

భోజన శాలకు రూ.15 లక్షల విరాళం

ప్రజాశక్తి-నల్లజర్ల

జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, వెంకటరత్నం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విద్యార్థులకు భోజనశార నిర్మించారు. సుమారు రూ.15 లక్షల ఖర్చుతో నిర్మించిన భోజనశాలను కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి బాపిరాజు కుటుంబ సభ్యులతో పాటు మండల నాయకులు నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వెంకటరత్నంకు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు రావూరి వెంకటరమణ, విద్యా కమిటీ చైర్మన్ కోడూరి నారాయణ, బేతిన దుర్గారావు, కోరా కన్నయ్య, ఆలపాటి రామకృష్ణ, నాదెండ్ల శ్రీరామ్ చౌదరి పాల్గొన్నారు.

సీట్ల కేటాయింపు ఎప్పుడో.?

అదిగో ఇదిగో అంటున్న ప్రభుత్వం
నేటికీ ప్రారంభం కాని తరగతులు
నిర్లక్ష్యం తగదంటున్న విద్యార్థి సంఘాలు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

విద్యా సంవత్సరం ప్రారంభమయ్యి 3 నెలలు కావస్తున్న డిగ్రీ అడ్మిషన్లపై ప్రభుత్వం జాప్యం వీడడం లేదు. ఈ అడ్మిషన్ల ప్రక్రియను గత నెలలో ఎట్టకేలకు చాలా ఆలస్యంగా ప్రారంభించింది. కానీ తరగతులను మాత్రం ప్రారంభించకపోవడంతో విద్యార్థులకు నేటికీ ఎదురు చూపులు తప్పడం లేదు. ఆన్ లైన్‌లో అభ్యర్థుల రిజిస్ట్రేషన్‌కు గత 26న తుది గడువు ఇచ్చింది. ఈ నెల 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ప్రకటించింది. అయితే రిజిస్ట్రేషన్ గడువును మళ్లీ ఈ నెల 4 వరకూ పెంచింది. సీట్ల కేటాయింపు తొలుత 1వతేదీ అని, మరోసారి 6వ తేదీ అని, 8వ తేదీ అని చెప్పింది. తాజాగా 10వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపి మళ్లీ వాయిదా వేసింది. ఎప్పుడనేది స్పష్టత ఇవ్వలేదు. దీంతో డిగ్రీ చదవాలను కుంటున్న విద్యార్థులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియను గత నెల 20 నుంచి ఈనెల 4 వరకూ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో 5 ప్రభుత్వ, 46 ప్రయివేటు డిగ్రీ కళాశాలలు, 3 అటానమస్ కాలేజీలు ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 6 ప్రభుత్వ, 40 ప్రయివేటు, ఒక అటానామస్, కోనసీమ జిల్లాలో 7 ప్రభుత్వ, 45 ప్రయివేటు, ఒక అటానామస్ కాలేజీ ఉన్నాయి. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆన్‌లైన్ విధానంలో డిగ్రీ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లాలో ఉన్న కళాశాలల్లో గతేడాది సుమారు 32 వేల సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ఏడాది కూడా సైన్స్, ఆర్ట్స్, కామర్స్, ఒకేషనల్ కోర్సుల్లో సుమారు 2,800 వరకు సీట్ల భర్తీకి అవకాశముంది. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గత నెల 20 నుంచి ఈనెల 4 వరకు ఆన్ లైన్‌లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 నుం చి 28వ తేదీ వరకు స్పెషల్ కేటగిరీ వెరిఫికేషన్ జరిపారు. ఫిజికల్లీ ఛాలెంజ్డ్, సిఎసి, ఎక్స్ట్రా కోరిక్యులర్ యాక్టివిటీస్, ఎన్‌సిసి, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వంటి స్పెషల్ కేటగిరీ వెరిఫికేషన్లు ఆయా యూనివర్సిటీల్లో ప్రాంతాల వారీగా నిర్వహించారు. కోర్సులను ఎంపిక చేసుకునేందుకు వెబ్ ఆప్షన్స్‌కు కూడా అవకాశమిచ్చారు. గత నెల 31 కల్లా సీట్ల కేటాయింపు పూర్తి చేయాల్సి ఉంది. ఈ నెల ఒకటో తేదీ నుంచే క్లాసులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల మరో నాలుగు రోజులకు పెంచారు.

నాలుగేళ్లు డిగ్రీ ఆనర్స్ కోర్సులు

జాతీయ విద్యా విధానం-2020 నిబంధనలను అనుసరించి ఎపి ఉన్నత విద్యా మండలి 2023 నుంచి నాలుగేళ్ల డిగ్రీ ఆనర్స్ కోర్సులు ప్రవేశపెట్టారు. సంప్రదాయక మూడేళ్ల డిగ్రీ కోర్సుల స్థానంలో నాలుగేళ్ల డిగ్రీ ఆనర్స్ కోర్సులు అమలు చేస్తున్నారు. అయితే కొన్ని ప్రత్యేక కళాశాలల్లోనే నాలుగేళ్ల డిగ్రీ ఆఫర్ చేస్తున్నారు. మెజార్టీ కళాశాలల్లో మాత్రం మూడేళ్ల డిగ్రీ కోర్సులున్నాయి. నాలుగేళ్ల కోర్సుల్లో గతంలో మాదిరిగా మూడు మేజర్ సబ్జెక్టులు కాకుండా ఒక్కటే ఉంటుంది. దీనిని సింగిల్ మేజర్ డిగ్రీ కోర్సుగా పిలుస్తారు. ఈ ఏడాది నుంచి నూతన విద్యా విధానం అమలవుతోంది.

సీట్ల కేటాయింపు ఎప్పుడు..?

గతంలో డిగ్రీ అడ్మిషన్స్ రూల్ ఆఫ్ రిజర్వేషన్ వారీగా నిర్వహించే వారు కాదు. గత ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి డిగ్రీ కోర్సుల్లో 50 శాతం రిజర్వేషన్లు తప్పనిసరి చేశారు. ఇంటర్‌లో కామర్స్ ఓ సబ్జెక్టుగా చదివిన వారికి మొత్తం బీకాం కోర్సులో 60 శాతం సీట్లు కేటాయిస్తారు. అలాగే ఆర్ట్స్, హ్యుమానిటీస్‌లో ఇంటర్ పూర్తి చేసిన వారికి మొత్తం బిఎ సీట్లలో 50 శాతం, తక్కిన 50 శాతం ఇంటర్‌లో సైన్స్ గ్రూపు పూర్తి చేసిన వారికి కేటాయిస్తారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో బిఎ, బికాం, బిఎస్‌సి సాధారణ కోర్సులతో పాటు, కంప్యూటర్, మార్కెట్ ఓరియంటెడ్, స్కిల్ ఓరియం టెడ్, ఒకేషనల్ కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సాధారణ కోర్సులకు రూ.3 వేల వరకు, కంప్యూటర్ కోర్సులకు రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు ఫీజు ఉంటుంది. అయితే ఈ ఏడాది అడ్మిషన్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపింది. ఎట్టకేలకు అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించి నప్పటికీ సీట్ల కేటాయింపు విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. తరగతుల ప్రారంభం కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తక్షణమే డిగ్రీ తరగతులను ప్రారంభించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సీట్ల కేటాయింపులో ఆలస్యం తగదు

గత 3 నెలల నుంచి విద్యార్థులు చదువుకి దూరమై ఎటూ వెళ్లకుండా ఉండిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఆన్ లైన్ దరఖాస్తులు పేరు చెప్పి వివిధ కారణాలు చెప్పి సీట్ల కేటాయింపులో ఆలస్యం చేస్తుంది. దీనివల్ల విద్యార్థి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. కావునా తక్షణమే డిగ్రీ సీట్లు కేటాయింపు జరగాలి. కేటాయింపు జరిగిన రోజు నుంచి ఒక వారం రోజుల వరకు విద్యార్థులకు సమయమిచ్చి సర్టిఫికెట్లు ఇచ్చి సీట్లు కన్ఫర్మ్ చేసుకోవడానికి అవకాశాన్ని ఇవ్వాలి. వెంటనే 2, 3 కౌన్సిలింగ్‌లను పూర్తి చేయాలి.

-ఎం.గంగా సూరిబాబు, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి



సమావేశంలో మాట్లాడుతున్న విప్పర్తి వేణుగోపాలరావు

సమస్యల పరిష్కారానికి చర్యలు అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

క్షేత్రస్థాయిలో ప్రజా అవసరాలపై సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను కోరారు. బుధవారం జడ్‌పి సమావేశ మందిరంలో జడ్‌పి స్థాయి సంఘ సమావేశాలు విప్పర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాని ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, కుడుపూడి సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అమలౌతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులకు సూచనలు చేశారు. రామచంద్రపురం జడ్‌పిటిసి ఎం.వెంకటేశ్వరరావు అకాల మరణానికి చింతిస్తూ సభ నిమిషం పాటు మౌనం పాటించింది. అనంతరం అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించి జడ్‌పి చైర్మన్‌తోపాటు, జడ్‌పి సిఇఒ లక్ష్మణరావు, జిల్లా వయోజన విద్య శాఖ డీడీ పోశయ్యలతో కలిసి సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అక్షరాంధ్ర వయోజన విద్య పుస్తకాలను జడ్‌పి చైర్మన్ ఆవిష్కరించారు. 7వ స్థాయి సంఘం చర్చలో కాలువల్లో చేపట్టిన పనులు పూడిక తీత, కొత్తగా ప్రతిపాదించిన అంశాలు, ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు సభ్యులకు వివరించారు. ప్రస్తుత ఖరీఫ్, రానున్న రబీ సీజనులకు కాలువల ద్వారా నీరు సక్రమంగా పంట పొలాలకు అందేలా చూడడంతో పాటు అకాల వర్షాల వల్ల పంట పొలాలు ముంపునకు గురి కాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. 4వ స్థాయి సంఘం విద్యా, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి సీజనల్ వ్యాధుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రతి వారం శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేస్తున్నామని వివరించారు. 3వ స్థాయి సంఘం వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సభ్యులు కోరారు. 2వ స్థాయి సంఘం గ్రామీణ అభివృద్ధికి సంబంధించిఉపాధి హామీ చట్టంలో చేపట్టిన పనుల పురోగతిని చర్చించారు. 5వ స్థాయి సంఘం సమావేశంలో అంగన్‌వాడీ కేంద్రాల తీరుపై చర్చించారు. స్థాయి సంఘాలు చర్చించి సూచించిన అంశాలన్నింటిపై ఉ అధికారులు సత్వర చర్యలు చేపట్టి, రానున్న సర్వసభ్య సమావేశంలో పూర్తి స్థాయి సన్నద్ధతతో సభలో వాటిని వివరించాలని చైర్మన్ వేణుగోపాలరావు కోరారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఇఒ వివివి ఎస్.లక్ష్మణరావు, డిప్యూటీ సిఇఒ రామ్ గోపాల్, జడ్‌పిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరం మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ వివివిఎస్.రామారావు తెలిపారు. ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి పరిషత్ సభ్యులు, అన్ని ప్రభుత్వ శాఖల మండల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల కార్యక్రమాలపై సమీక్ష ఉంటుందని ఆయన తెలిపారు.

వైసిపి రాష్ట్ర నేతగా రమేష్ బాబు

ప్రజాశక్తి - సీతానగరం

వైసిపి రాష్ట్ర వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రటరీగా పెదపాటి రమేష్ బాబు నియమితులయ్యారు. స్టేట్ వాలంటరీ వింగ్ అధ్యక్షుడు నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు ఎంపికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎంఎల్ఎ జక్కంపూడి రాజా, జక్కంపూడి గణేష్, జక్కంపూడి విజయలక్ష్మికి డాక్టర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ఐ రవీంద్రకు ఘన సత్కారం

ప్రజాశక్తి - సీతానగరం

బుధవారం సీతానగరం తహశీల్దారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ రవీంద్రకు వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రవీంద్ర జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయారు. ఈ కార్యక్రమంలో డిటి సునీత పాల్గొన్నారు.

డిఎన్ఆర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

ఇటీవల మరణించిన దుళ్ల మాజీ సర్పంచ్ దూడల నాగేశ్వరరావు కుటుంబాన్ని బుధవారం పలువురు పరామర్శించారు. వైసిపి రాష్ట్ర నాయకులు రావిపాటి రామచంద్రరావు, శ్రీషిరిడీ సాయి విద్యాసంస్థల అధినేత తంబాబత్తుల శ్రీధర్, సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ అధ్యక్షులు రత్నం అయ్యప్ప, జేగురుపాడు సర్పంచ్ వై.స్టాలిన్, ఎంపిటిసి ఆకుల సుధాకర్, క్లాస్ వన్ కాంట్రాక్టర్లు మల్లిడి సత్యనారాయణ రెడ్డి, తోకల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలేపల్లి మురళీధర్, దుళ్ల సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిట్టూరి అమ్మిరాజు, తాతపూడి బాబి, వరగోగుల వెంకటేశ్వరరావు వరగోగుల రుద్రయ్య పరామర్శించిన వారిలో ఉన్నారు.

కార్టూ'నిజం'



జిజిహెచ్‌లో పారిశుధ్యం, భద్రతపై సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రభుత్వాసుపత్రిలో భద్రత, పారిశుధ్యం, ఆహార సరఫరాపై అధికారులు, నిర్వహన సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం ఆసుపత్రిలో 67 మంది భద్రతా సిబ్బందికిగాను 55 మంది మాత్రమే పని చేస్తున్నారని, తక్కువగా ఉన్న సిబ్బంది సంఖ్యకు అనుగుణంగా ఏజెన్సీ చెల్లింపులపై కోత విధించాలని ఆదేశించారు. పూర్తి స్థాయి నియామకాలు చేపట్టకపోతే ప్రస్తుత ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి వేరే సంస్థకు పనులు అప్పగిస్తామని హెచ్చరించారు. పారిశుధ్య సిబ్బంది విషయంలో 90 మందికి గాను 89 మంది పని చేస్తున్నారని తెలిపారు. మిగిలిన సిబ్బందిని వెంటనే నియమించాలని, రోగులకు ఆహారం నాణ్యతతో ఉండాలని, జిల్లా స్థాయిలో ఐవిఆర్ఎస్ ద్వారా రోగుల నుంచి అభిప్రాయాలు సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం మీద సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రి ఆవరణలో లోతట్టు ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కూల్చివేసిన భవనాల అవశేషాలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ బి.సౌభాగ్య లక్ష్మి, ఆర్ఎంఒ ఆర్‌వి.సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ రెడ్డి, సెక్యూరిటీ ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి

సొసైటీల్లో చైర్మన్, సిఇఒల పాత్ర కీలకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లాలోని సొసైటీల పర్సన్ ఇన్‌ఛార్జిలకు బుధవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎం.వెంకట రమణ మాట్లాడుతూ సహకార సంఘాల సభ్యుల సహకారంతో నడిచే స్వయంప్రతిపత్తి సంస్థలని, సంఘాల అభివద్ధిలో పర్సన్ ఇన్‌ఛార్జ్ కమిటీ చైర్మన్, సభ్యులు మరియు ముఖ్య కార్యనిర్వహణ అధికారులు కీలకపాత్ర వహిస్తున్నారని పేర్కొన్నారు. సంఘాల సమర్థ వృద్ధి కోసం పాలకవర్గంలోని ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ఎపి రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ సహకార శిక్షణా కేంద్ర వైస్ ప్రిన్సిపల్ ఆదిమూలం వెంకటేశ్వరరావు మాట్లాడారు. సంఘం కార్యకలాపాల పర్యవేక్షణ, సరైన పాలనకు పర్సన్ ఇన్‌ఛార్జ్ చైర్మన్ మార్గనిర్దేశం చేయడం ముఖ్య బాధ్యత అన్నారు. వార్షిక సాధారణ సభ నిర్వహణ, బడ్జెట్ ఆమోదం, ఆడిట్ నివేదికలకు ఆమోదం ఇవ్వడం వంటి అంశాలు పాలకవర్గం తప్పనిసరిగా చేయవలసిన విధులు అని వివరించారు. డివిజినల్ కోఆపరేటివ్ అధికారి ఎం.కనకదుర్గారెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎజిఎం శ్రీనివాస్, సహకార సంఘాల పర్సన్ ఇన్‌ఛార్జ్ చైర్మన్‌లు, సభ్యులు, సిఇఒలు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సహకార అధికారి

భవన నిర్మాణ కార్మికుల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి -నిడదవోలు

అభ్యుదయ పెయింటర్స్, ఆర్టిస్ట్స్ ప్రెసిడెంట్ రవ్వ సురేష్ కుమార్ ఆధ్వర్యాన 14న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల జిల్లా సభ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రవ్వా సురేష్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి, నేటి కూటమి ప్రభుత్వం రెండు కూడా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డును నిర్వీర్యం చేశారనీ కార్మిక శాఖ ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు నిలిపివేసి కార్మికులకు తీరని ద్రోహం చేసిన నేపథ్యంలో జిల్లా స్థాయి నిర్మాణ కార్మికుల సభ ద్వారా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించే లక్ష్యంతో జరిగే సభకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున హాజరవ్వాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పకదారి మళ్ళించిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి బోర్డు నిధులను తక్షణమే జమ చెయ్యాలని ఇచ్చిన కోర్టు ఆదేశాలు సైతం పాలకులు బేఖాతరు చేస్తూ, అన్ని రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నా ఎపిలో అమలు చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం మరిచి పాలకులు పాలన చేస్తున్నారని చెప్పారు. బవిరిశెట్టి నాగేంద్ర, యాదాల రమణ, ఆర్.సురేష్, యెమిలి కార్తీక్, మహేష్, శిరంశెట్టి సూర్య, వాకలపూడి శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ భారతి ఆధ్వర్యంలో విద్యాశాఖ, డ్వాక్రా, ఇతర శాఖల ద్వారా జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి గుర్రాల జ్యోత్స్న, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు అన్ని గ్రామాల ప్రజా పరిషత్ కార్యదర్శులతో కలిసి అభివద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సమావేశం తరువాత, సీతానగరం ఎంపీపీ జ్యోత్స్న, పంచాయతీ రాజ్ ఫ్యాక్ అధికారులు ఉమ్మడి ప్రకటన విడుదల చేస్తూ, అభివద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి-కడియం

గ్రామాల్లో ప్రాథమిక వైద్య సేవలందించే గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివని షైన్ ఆసుపత్రి వైద్యులు పవన్ కిషోర్, పథ్వి అన్నారు. ఎపి బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం రాజమహేంద్రవరం, గానుగ వీధిలోని షైన్ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించారు. కడియం మండల శాఖ అధ్యక్షుడు బిఎస్‌వివి.ప్రసాదరావు, కార్యదర్శి పి.రాజ్‌కుమార్, కోశాధికారి ఎస్‌కె.రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వైద్యులు పథ్వి, పవన్ కిషోర్ మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వైరల్ ఫీవర్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు కొమ్మ శ్రీనివాస్, ఎస్‌కె.ఇమామ్, కన్నాబత్తుల శ్రీనివాస్, గౌరిష్ బాబు, జిల్లా నాయకులు ప్రకృతి సత్యనారాయణ, రాంబాబు, ఎంవివి.సత్యనారాయణ, అంజిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వై.శరభయ్య, మధుసూదన్ రెడ్డి, రవి ప్రసాద్, గోవింద్, గణేష్, శేఖర్, వరహాల బాబు, కిరణ్ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో పాల్గొన్న భవిత సెంటర్ సిబ్బంది

వికలాంగ పిల్లలకు నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి -దేవరపల్లి

గోపాలపురం నియోజకవర్గ పరిధిలో వికలాంగ విద్యార్థుల కోసం దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఎంపిపి కెవికె.దుర్గారావు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలున్న పిల్లలను ఇతర పిల్లలతో సమానంగా పెంచి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కో ఆర్డినేటర్ కనకబాబు మాట్లాడుతూ, విద్యా బోధనలో ఎటువంటి వెనుకబాటూ లేకుండా ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్ అందజేస్తోందని, ఎలాంటి పాఠశాలలోనూ ప్రత్యేక అవసరాల పిల్లలకు అడ్మిషన్లు నిరాకరించే అవకాశమే లేదని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం, టీ, స్నాక్స్‌ను కో ఆర్డినేటర్ కనకబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు మాణిక్యం తిరుమలదాసు, కెఆర్‌ఎస్‌వివి అప్పారావు, జెఎస్‌ఎన్.సత్యనారాయణ, ఆకుల ఉమామహేశ్వరరావు, భగవతీదేవి, హెచ్‌ఎం సూర్యనారాయణ, భవిత సెంటర్ ఉపాధ్యాయులు, వైద్య బృందం పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహనకు మారథాన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాల, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ ఆధ్వర్యాన బుధవారం ఐదు కిలోమీటర్ల మారథాన్ రన్ నిర్వహించారు. వై-జంక్షన్ నుంచి ఇస్కాన్ టెంపుల్ వరకు ఈ రన్ నిర్వహించారు. దీనికి జిల్లా నుంచి వివిధ కళాశాలల నుంచి 17 నుంచి 25 ఏళ్ల వయసున్న విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పి.ప్రశాంతి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవి పైన అవగాహన పెంచుకోవాలని, మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదని తెలిపారు. పురుషుల విభాగంలో పి.జానీ, కె.హేమంత్, స్త్రీల విభాగంలో ఎం.అనుపమ, ఎస్.మహాలక్ష్మి, ట్రాన్స్‌జెండర్స్ విభాగంలో హన్సిత శ్రీలీల విజేతలుగా నిలిచారు. ఈ విజేతలను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.రవితేజ, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్, డాక్టర్ జె.సురేష్, డాక్టర్ వసుంధర, ఆదిలింగం, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు ఎ.సుభాషిణి, పవన్, భవాని, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు సంకల్ప్‌పై అవగాహన

ప్రజాశక్తి -నిడదవోలు

పట్టణంలో రాయపేటలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంకల్ప ప్రోగ్రాంలో భాగంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ ఐదు సేవలను వివరించారు. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ జెల్లి సౌజన్య మాట్లాడుతూ మెడికల్ లీగల్ కౌన్సెలింగ్ పోలీస్ సలహాలు, షెల్టర్, ఆపదలో ఉన్న మహిళలకు ఎటువంటి సహాయం కావాలన్నా 24 గంటలూ విధులు నిర్వహిస్తుందన్నారు. డివిసి యాక్ట్, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు, పోక్సో యాక్ట్ మొదలైన విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పారామెడికల్ సరస్వతి, జువ్వల రాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారధి పోటీలు

ప్రజాశక్తి-గోపాలపురం

విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు వారధి ఫౌండేషన్ పోటీలను నిర్వహిస్తోందని ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వరరావు తెలిపారు. వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన, డిబేట్స్ పోటీలను గోపాలపురం హైస్కూల్లో బుధవారం నిర్వహించారు. ఈ పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, గోపాలపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి జిల్లా స్థాయికి రెండు టీములు ఎంపికైనట్టు కాంప్లెక్స్ చైర్మన్ పివి.కనక పద్మ తెలిపారు

యుటిఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బిక్కవోలు

తమ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన రణభేరి పోస్టర్‌ను బుధవారం పందలపాకలో యుటిఎఫ్ నేతలు ప్రారంభించారు. యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్.గోవిందరావు, ఎస్.సతీష్ రెడ్డి నేతృత్వంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసరావు, యుటిఎఫ్ నేతలు యు.అంజనీ కుమార్, సిహెచ్.వీరభద్రరావు, పాఠశాల హెచ్ఎం సిహెచ్.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు కె.సత్తిరెడ్డి, వీర్రెడ్డి, ఎస్‌వి.రమణ, ప్రసన్నకృష్ణ, విజయలక్ష్మి, సుగుణ లీల, ఎస్.సూరిబాబు ఎత్తున పాల్గొన్నారు.

సత్యనారాయణకు మాజీ మంత్రి వనిత పరామర్శ

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెం గ్రామ వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు బళ్ల సత్యనారాయణ ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకోవడంతో రాష్ట్ర మాజీ హోంశాఖ మంత్రి వైసీపీ గోపాలపురం ఇంచార్జి తానేటి వనిత సత్యనారాయణను బుధవారం పరామర్శించారు. ఎంపిపి కుప్పాల దుర్గారావు, కూచిపూడి సతీష్ వైస్ ఎంపిపి సాదే సుబ్బారావు, నరహరిశెట్టి రాజేంద్రబాబు, జి. జనార్ధనరావు, కుసులూరి సతీష్ సర్పంచ్ భరత్ బాబు, సుధాకర్ సుధీర్, రాజు ఆనంద్ సత్యనారాయణను పరామర్శించారు.

గ్రామాల అభివృద్ధిపై కార్యాచరణ చేపట్టండి

ప్రజాశక్తి-తాళ్లపూడి

గ్రామపంచాయతీలు మరింతగా అభివృద్ధి చెంది ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు కార్యాచరణతో ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపిడిఒ ఎస్.వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యచరణపై వివిధ శాఖల అధికారులకు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ నిర్వహించారు. డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని కాట్రావులపల్లిలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 9 మందిని అరెస్టు చేసినట్లు సిఐ వైజకె.శ్రీనివాస్ తెలిపారు. వారి నుంచి రూ.21,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆత్రేయపురం గ్రామ శివారు కోటేరు పుంత రోడ్డులో పేకాట ఆడుతున్న శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి వద్ద నుంచి రూ.4,200 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

బిక్కవోలులో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రవిచంద్రకుమార్ తెలిపారు. కొమరిపాలెంలో ధాన్యం నిల్వ చేసే సావిడిలో పేకాడుతున్నారని సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి ఏడుగురిని పట్టుకుని, యజమానిని అరెస్టు చేసి వారి నుంచి 4 బైకులు రూ.34,790 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని గొల్లప్రోలు మండలం ఎ.మల్లవరం గ్రామానికి చెందిన సిద్ధా విజయబాబు అనధికారికంగా మద్యాన్ని విక్రయిస్తున్నట్టు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జి.వి.లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అతని వద్ద నుంచి 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు.

పలువురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని గ్రామాల ప్రముఖ కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అత్యధికంగా మద్యం తాగి ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిని అనుమానం వ్యక్తం చేసి బ్రీత్ ఎనరైజర్ మిషన్తో పరీక్షించారు. అత్యధికంగా మద్యం తాగిట్లు గుర్తించి ఐదుగురు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్. రాము తెలిపారు.

ప్రిన్సిపల్ సురేష్‌రెడ్డి సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు



సురేష్‌రెడ్డిని సత్కరిస్తున్న పాపారావు తదితరులు

మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్‌రెడ్డి సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక అవార్డును స్వీకరించిన సందర్భంగా ఆలమూరు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రిన్సిపల్‌గా సురేష్‌రెడ్డి విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు కళాశాల పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ప్రధాన కార్యదర్శి గారపాటి త్రిమూర్తులు, పినపళ్ల సర్పంచ్ సంగీత సుభాష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాలా సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

ప్రజాశక్తి - కొత్తపేట

నియోజకవర్గంలో యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడెక్కడ ఎంత ఉంది ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వివరంతో పత్రిక ముఖంగానే అందించడంతోపాటు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ యూరియా బస్తా ప్రభుత్వ నిర్ణయించిన ధరకే రైతులు కొనుగోలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి రైతులు నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గనిశెట్టి వీరేష్,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కడలి వీరేశ్వరరావు, నియోజకవర్గం ఎస్‌సి సెల్ పల్లి యేసు పాల్గొన్నారు.

యూరియాపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

యూరియా లభ్యతపై బుధవారం మండలంలోని కేదార్లంక, అద్దంకివారిలంక, కపిలేశ్వరపురం, తాతపూడిలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తహశీల్దార్ జి.శ్రీనివాస్, వ్యవసాయాధికారి బి.లవకుమార్ పాల్గొని మాట్లాడుతూ రబీ సాగుకు అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు, వ్యవసాయ శాఖ, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

దేవి ఉత్సవాలకు పందిరి రాట ముహూర్తం

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపం వద్ద రానున్న దసరా నేపథ్యంలో దేవి ఉత్సవాలకు పందిరి రాట ముహూర్తం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిచారు. అర్చక స్వాములు ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి సత్యానందం పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, కూటమి నేతలు కొత్తపల్లి రాంబాబు, గుండు మల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మందేశ్వరస్వామి హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానం నందు హుండీలను బుధవారం లెక్కించారు. 8నెలల11రోజులకుగాను రూ.8,80,131, అన్నప్రసాద ట్రస్టుకు రూ.85,357, క్షేత్రపాలకులు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానానికి రూ.40,517వెరసి మొత్తం రూ.10,06,005 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్, ఇఒ దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని జిల్లా దేవదాయ శాఖ అధికారి, సహాయ కమిషనర్ వి.సత్యనారా యణ తదితరులు పర్యవేక్షణాధికారులుగా ఉన్నారు. కార్యక్రమంలో మందపల్లి ఎంపిటీసీ సిద్ధంశెట్టి సత్యనారాయణ , సాధు చెంచయ్య , గ్రామ పెద్దలు, మందపల్లి పంచాయితీ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర రావు, కొత్తపేట విఆర్ఒ యు.సీతా సుభాషిణి, సేవా వాలంటీర్లు, దేవస్థానం అర్చకులు, వేద పండి తులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోగికి రూ.లక్ష సాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలంకకి చెందిన పేరాబత్తుల చిరంజీవి శ్రీనివాస్ కిడ్నీ ఫెయిల్యూర్‌తో బాధపడు తున్నాడు. బాధితుని ఆరోగ్య ఖర్చులకు అదే గ్రామానికి చెందిన కొమ్ముల శివ సత్యనారాయణ ఆధ్వర్యంలో రూ 1,02,251 నగదు సేకరించి బుధవారం కొమ్ముల భద్రం,కొమ్ముల రాఘవులు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారుర.కాకినాడ ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఈ నెల 14న జరగనుంది. అందుకు ఖర్చు సుమారు రూ.10లక్షలు అవుతుందని వైద్య నిపు ణులు తెలిపారు ఈ కుటుంబం గత 3 ఏళ్లగా డయాలిసిస్ ఖర్చులు భరిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పెద్ద కుమారుడిని కూడా ఇలాంటి వంశపారంపర్య సమస్య వల్ల కోల్పోయారు. చేయూత నిచ్చే దాతలుఫోన్ పే 9866481599కి సహాయం అందించాలన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జి శివ తొలగింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎమ్ఆర్‌పిస్ మామిడికుదురు మండల ఇన్‌ఛార్జి ఉంద్రాజవరపు శివను సస్పెండ్ చేస్తూ జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ సామ్రాట్ కె.వి మధు మాదిగ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. సంఘం ఆదేశాల మేరకు శివను మండల ఇన్‌ఛార్జి బాధ్యతల నుంచి తొలగించామన్నారు.

పిఎం సూర్యఘర్ యోజనపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సౌరశక్తి వినియోగంతో విద్యుత్ ఆదా చేసేందుకు పిఎం సూర్య ఘర్ యోజన దోహదం చేస్తుందని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం కమిషనర్ జి.రవి వర్మ అధ్యక్షతన పిఎం సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహనా సదస్సు జరిగింది. విద్యుత్ వినియోగదారులంతా సబ్సిడీ పై లభించే సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకుని 300 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించు కోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎల్విన్ ఎనర్జీ ప్రతి నిధులు నగర పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎపై ఆరోపణలను వెనక్కు తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంకలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు, స్థానిక ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావుపై సామాజిక కార్యకర్త బొజ్జ ఐశ్వర్య చేసిన విమర్శలను వెంటనే వెనక్కి తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత డిమాండ్ చేశారు. బుధవారం బండారులంకలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఐశ్వర్య ఎక్కడి నుంచి వచ్చి మాట్లాడుతున్నారో చెప్పాలని, అసలు బండారులంకలో ఆమెకు ఓటు ఉందా అని ప్రశ్నించారు. ఎంఎల్ఎపై విమర్శలు చేస్తున్న ఐశ్వర్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమలాపురం అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే ఆనందరావు అని సగర్వంగా చెప్పగలమన్నారు.. ఆనందరావు చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా, గత వైసిపి ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేస్తున్నప్పుడు కళ్ళకు కట్టినట్టు కనపడుతున్న ఈదరపల్లి, నడిపూడి వంతెనలు చూసి మాట్లాడాలన్నారు. అసలు బండారులంక గురించి ఆమెకు ఏమి తెలుసో తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి చింతా శంకర మూర్తి, పిచ్చుక శ్యామ్, మాజీ ఎంపిటిసి మాడా మాధవి,కాశిన బాబి, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో కలపాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం



అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

అఖిల పక్ష జెఎసి ఆధ్వర్యంలో రామ చంద్రపురం నియోజకవర్గం జిల్లాలో కలపాలని ఆర్‌డిఒ కార్యాలయం వరకు ప్రజా సమీకరణతో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. అమలాపురం వద్దు - కాకినాడ ముద్దు..కలిపే వరకు పోరాటం ఆగదు అంటూ నినాదాలు చేసారు. జెఎసికన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బత్తుల సిద్దూ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవిల్లి గోపాలరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, రామచంద్రపురం టిడిపి సీనియర్ నాయకులు ఎన్.బలరాం, జనసేన పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోట శ్రీనివాస్, సిపిఐ నాయకులు పి.రాము, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు వివిధ విద్యాసంస్థల నుంచి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17,18,19 తేదీల్లో మండల స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఎఎస్ఎస్.రమాదేవి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి క్రీడల నిర్వహణ కొరకు ఎంపిడిఒ నరేష్ కుమార్, ఎంఇఒ హరిప్రసాద్ సమక్షంలో ఎస్‌జిఎఫ్ రమాదేవి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, వాలీబాల్, యోగ, చెస్ పోటీలను నిర్వహించనున్నారు. అథ్లెటిక్స్ విభాగాలలో సెప్టెంబర్ 17 న బాలురకు, సెప్టెంబర్ 18వ న బాలికలకు, 19న బాలురు మరియు బాలికలకు స్పోర్ట్స్ నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

క్రీడల పట్ల ఆసక్తి అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

న్యాయవాదులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని స్థానిక 3వ ఆదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది సూచించారు. స్థానిక కోర్టు సముదాయంలో రూ.3 లక్షలతో నిర్మించిన క్రికెట్ ఆస్ట్రో టర్ఫ్ ప్రాక్టీస్ వికెట్‌ను ఆమె బుధవారం ప్రారంభించారు. 6వ జిల్లా కోర్టు న్యాయమూర్తి పి.గోవర్ధన్ బౌలింగ్ చేయగా ఆనంది బ్యాటింగ్ చేశారు. క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్లో న్యాయమూర్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

పామర్రులో కళాజాతా

ప్రజాశక్తి - రామచంద్రపురం

పామర్రు గ్రామంలో వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత బుధవారం కళాజాత నిర్వహించారు పామర్రులో ఎం.రమేష్ కళా బృందానికి చెందిన బాబురావు లావణ్య తదితరులు కళాజాత నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం, సిబ్బంది, కార్యదర్శి చింటూ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాచర గ్రామంలో బుధవారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహనా ర్యాలీ జరిగింది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చైల్డ్ ఫండ్ ఇండియా లింకు వర్కర్ స్కీము ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన కల్పిం చారు. అనంతరం విద్యార్థినులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యా యులు నూకపెయ్యి వెంకట్‌రావు తదితరులు, పాల్గొన్నారు.

పారదర్శకంగా రేషన్‌కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధి 18 గ్రామాలలో 39 రేషన్‌షాపులకుగాను 23,906 రేషన్ కార్డులు వచ్చాయని, పారదర్శకంగా లబ్ధిదారులకు పంపిణీ జరగాలని తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు మండల రెవెన్యూ కార్యాలయంలో విఆర్‌ఒలతో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు. ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ కార్డుల పంపిణీ గురువారం నుంచి మండల ంలో ఆయా రేషన్ షాపుల పరిధిలో విఆర్‌ఒల ఆధ్వర్యంలో సచివాలయం ఉద్యోగులు లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రమాయమ్మ, బి గుమస్తా సుబ్రహ్మణ్యం, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No.174/2021, O.S.No. 554/2021

Between :
మడికి రాజేశ్వర దయాళ్ ...పిటీషనరు
మరియు
1) వర్ధిపర్తి మాచార వల్లి నర్సలక్ష్మీ
2) భీమరాజు మాచార నాగమణి ..రెస్పాండెంట్స్
To రెస్పాండెంట్స్:-
R1 : వర్ధిపర్తి(మాచార) వల్లి నర్సలక్ష్మీ, W/o. శివరామ కృష్ణ, డో.నెం.65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.
R2 : భీమరాజు మాచార నాగమణి, C/o. వర్ధిపర్తి మాచార వల్లి నర్సలక్ష్మీ, డో.నెం. 65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.

పై నెంబరు దావాలో మరియు పిటిషన్ లో 1వ మరియు 2వ రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు కావున **ది. 25-09-2025 తేదీ వాయిదా వేసియున్నారు, ఆ రోజు ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీరు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అద్దేపల్లి మురళీధర్,
పిటీషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ది.10-09-2025 ప్రతాప్ నగర్, కాకినాడ సెల్: **98491 70270**

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 554/2021

Between :
మడికి రాజేశ్వర దయాళ్ ...వాది
మరియు
1) వర్ధిపర్తి మాచారవల్లి నర్సలక్ష్మీ
2) భీమరాజు మాచార నాగమణి ..ప్రతివాదులు
To ప్రతివాదులు:-
D1 : వర్ధిపర్తి (మాచార)వల్లి నర్సలక్ష్మీ, W/o. వర్ధిపర్తి శివరామ కృష్ణ,డో.నెం.65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.
D2 : భీమరాజు (మాచార) నాగమణి, C/o. వర్ధిపర్తి మాచార వల్లి నర్సలక్ష్మీ, డో.నెం. 65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.

పై నెంబరు దావాలో 1 మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా, మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-09-2025 తేది ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
అద్దేపల్లి మురళీధర్
వాదీ తరపు అడ్వకేట్
కాకినాడ. ది.10-09-2025 ప్రతాప్ నగర్, కాకినాడ సెల్: **9849170270**

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE III ADDITIONAL DISTRICT JUDGE: KAKINADA
A.S.No.45/2025

Between :
Smt. Edarapalli Parvathi ..Appellant/Plaintiff
and
Polavarapu Venkata Ramana ...Respondent/Defendant
To,
Polavarapu Venkata Ramana, S/o.Veerraju, Age: 59 years, Dy. Executive Engineer P.W.D. Department, R/o.Door No.4-285/5, Old Gaigolupadu, Kakinada Rural Mandal, East Godavari District.
(Respondent/Defendant)

That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **17-09-2025** either in person or through your advocate at **10.30 A.M,** if both of you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of appeal notice, published as per the orders of the Hon'ble Court dated:08-09-2025
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

ఆస్తి దస్తావేజులు పోయినవి

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **పులవర్తి అవినాష్, తండ్రి: విశ్వనాధం,** డి.నెం. 2-25-56, బాలాజీనగర్, నిడదవోలు, తూ.గో.జిల్లా, ఆం.ప్ర.-534301 అను వారికి చెందిన సొంత ఆస్తి అయిన ఇంటి నెం:2-4-3, ప్లాట్ నెం:45, సర్వే నెం:2-4, బాలాజీ నగర్, నిడదవోలు, ఆస్తి:327.5 చదరపు గజముల స్థలము, తేది.18-11-2022న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నిడదవోలు నందు (డాక్యుమెంట్ నం: 9275/2022) ద్వారా నేను కొనుగోలు చేసియున్నాను. ఈ సేల్ డీడ్ ఒరిజినల్ నా వద్ద సురక్షితంగా ఉంది. అయితే, ఈ ఆస్తికి సంబంధించిన క్రింది లింక్ డాక్యుమెంట్లు ఒరిజినల్స్ పోయినవి.
1.తేది:19-05-2005 నాటి డాక్యుమెంట్ నెం.1210/2005
2.తేది: 8-09-2009 నాటి డాక్యుమెంట్ నెం.1750/2009
3.తేది:29-06-2010 నాటి డాక్యుమెంట్ నెం.2200/2010
4.తేది:30-12-2020 నాటి డాక్యుమెంట్ నెం.6862/2020
(దార్ల కోట సత్తిబాబు, తండ్రి: రామారావు)
దొరికినవారు సెల్: 9248866098 కు సంప్రదించగలరు.
ఇట్లు
సం/-పులవర్తి విశ్వనాధం,
నిడదవోలు. సెల్ : 92488 66098

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
IA 355/2024 in O.S.353/2023

Between:-
State Bank of India, RASMECC&SARC, Danavaieta, Rajahmundry, Rep by its Manager, SARC wing ...**Petitioner/Plaintiff**
And
Kanchipati Govindu S/o. Devudu, D.No.25-2-9, Jaya Krishnapuram, Kantipudi Rama rao,School, Raja mahendravaram, East Godavari District,Pin533101.
...**Respondent/Defendant**

పై నెంబరు గ్రంధంలో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకొకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయు చున్నారు. కావున **ది.26-09-2025** సం॥లు తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపు కొనవలెను. లేనియెడల సదరు గ్రంధంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
డి.సుజాత
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
09-09-2025 సెల్.8317648715

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
E.P. 222 of 2024 in
ARBITRATION CASE No.1072 of 2013

Between:
M/s. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) కాకినాడ, సర్పవరం బ్రాంచ్ తరపున రికవరీ మేనేజర్ మరియు స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ పబ్బినీడి సూర్య రామ దుర్గా ప్రసాద్ ... **డి.హెచ్.ఆర్**
మరియు
కేశవరపు శ్రీరామమూర్తి & ఇతరులు ..జె.డి.ఆర్స్
జె.డి.ఆర్-1: తండ్రి: సుబ్బారావు, హిందూ, బిజినెస్, డోర్ నెం.1-7, నవర, సామర్లకోట, తూ॥గో॥జిల్లా
జె.డి.ఆర్-2: బుర్రా సూరిబాబు, తండ్రి: సుబ్బారావు, హిందూ, బిజినెస్, డోర్ నెం.2R-11, నవర, సామర్లకోట, తూ॥గో॥జిల్లా

పై నెంబరు గల ఆర్బిట్రేషన్ అవార్డ్ తాలూకు సొమ్మును వసూలు ఇప్పించవలసిందిగా కోరుతూ డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన ఇ.పి.లో 1 మరియు 2వ జె.డి.ఆర్.కి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టు వారు పలుమార్లు 0.21 Rule 22 C.P.C ప్రకారం నోటీసులు పంపినప్పటికి సదరు 1వ మరియు 2వ జె.డి.ఆర్. తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నారు. పై నెంబరు ఇ.పి. **15-09-2025** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై ఇ.పి. తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
దూళ్ళ శివాజి, అడ్వకేట్,
డోర్ నెం.33-1-30/5, గోల్డ్ మార్కెట్ సెంటర్, రాజాజీ వీధి,
కాకినాడ ది.10-09-2025 కాకినాడ-1, సెల్: 70133 28258

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
(మైనరు చుండూరు రుషితచౌదిరి వయస్సు 10 కొరకు)
G.W.O.P 85/2025

Between:-
చుండూరు శ్రీనివాసరావు తండ్రి సోమయ్య, హిందువు, వయస్సు50, R/o.D.No.8-63, కొండపల్లి, ఇబ్రహిం పట్నం, కృష్ణాజిల్లా. **...పిటీషనర్**
మరియు
Nill ...రెస్పాండెంట్స్

పైనెంబరు గార్డియన్ గ్రంధంలో చనిపోయిన చుండూరు సాయినాగ దీప్తి గారి కుమార్తె అయిన చుండూరు రుషిత చౌదిరి మైనరు అయినందున పిటీషర్ చుండూరు శ్రీనివాస్ గారిని గార్డియన్ నియమించమని మరియు మైనరు యొక్క అభివృద్ధి, చదువుకొరకు,ఆమెకు గల 1/3వంతు వాటాను వారితో పాటు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని విక్రయించుటకు అనుమతులు కోరుతూ దాఖలు చేసిన G.W.O.P లో ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.19-09-2025 ఉదయం 10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవలసిందిగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు
తూర్పుగోదావరి జిల్లా పిడింగొయ్యి సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామ పంచాయితీ ఏరియాలోని కాతేరు రెవిన్యూ గ్రామం తాలూకు ఆర్.యస్.నెం.117 రు పూరా య.40-72ట్లు భూమిల శ్రీశ్యామలాంబ అమ్మవారి దేవస్థానము భూమి ఛ.గ.115.88లు స్థలముపోను మిగిలిన భూమిలో చ.గ.153లు స్థలములో ది.30-03-2002 సం॥రం॥ తేదీన కాతేరు గ్రామ పంచాయితీ ది.12-06-2002 సం॥రం॥ తేదీన ప్రోసీడింగ్ నెం.225/2001-2002రుగా అప్రూవ్డ్ కాబడిన బిల్డింగ్ ప్లాను స్థలములో నిర్మించిన డోరునెం.12-2-250రు గల ఆర్.సి.సిగ్రౌండ్ మరియు ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్ మేడ యింటికి హద్దులు కొలతలు.
తూర్పు:- కోడూరు నారాయణరావు గారు వగైరాలు ఇంటిగోడ అ.69-0లు
దక్షిణం:- రాజవీధి అ 19-3లు
పడమర:- పాలచర్ల సురేష్ కుమార్ గారి స్థలం అ 69-0లు
ఉత్తరం:- ఈదల రంగారావు గారి స్థలం అ 20-60లు
కె.హనుమంతరావు
అడ్వకేట్
రాజమండ్రి రాజమండ్రి
ది.09-09-2025 సెల్.9849690996

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KAKINADA
FDP. No.3/2023 in O.S.No.72/2017

Between:
Chappidi Swaminadharao ...Petitioner/Plaintiff
and
Cheemakurthi Subbarao and others ...Respondents/Defendants
To: R1: Cheemakurthi Subbarao, S/o. Radhakrishnamurthy, C/o. Srikakulapu Satyanarayana, Business, D.No.11-97, Opp. Satya Theatre, Main Road, Kothapeta.
R2: Cheemakurthi Mythili, W/o. Cheemakurthi Subbarao, C/o. Srikakulapu Satyanarayana, Business, D.No.11-97, Opp. Satya Theatre, Main Road, Kothapeta.
R3: Thammana Ramakrishna, S/o. Kasi Viswanadham, Plot No.2, Satyalakshmi Apartment, 2nd Floor, Tilak Street, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 1 to 3 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**18-09-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT TENDER NOTIFICATION

Roc No. 5926/2025/E4 **Dated: 10-09-2025**

Tenders invited through ap e procurement platform for 19 works, Tenders invited through with an estimated amount value of **Rs. 1,16,86,740/-** from the eligible contractors in the following manner.

One Works for an amount of Rs. 6,24,000/-
Last date and time for downloading bid documents: Dt. 16-09-2025 upto 10-00 AM

Eighteen Works for an amount of Rs. 1,10,62,740/-
Last date and time for downloading bid documents: Dt. 23-09-2025 upto 10-00 AM

Tender Inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada
Mail: kkd_mplcorp@yahoo.com
Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **BHAWNA,** *I.A.S.,*
Commissioner
MUNICIPAL CORPORATION,
KAKINADA

జీప్ వేలం చేయబడును

కె.గంగవరం మండలం కోటిపల్లి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం నకు సంబంధించిన ప్రభుత్వం వాహనం **జీప్ నంబర్ ADM 5278** జీప్ నిరుపయోగంగా ఉంది. **18-09-2025 ఉదయం 11.00 గంటలకు** బహిరంగ వేలం వేయబడును ఆసక్తి గలవారు వేలంపాట పాల్గొనవచ్చును.

డి.ఎస్.సుందర్ సింగ్
అసిస్టెంట్ ఇంజనీర్, డబ్ల్యూ ఆర్ సెక్షన్
ఇరిగేషన్ కార్యాలయం
కోటిపల్లి, కె.గంగవరం మండలం

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM
OPNo.143of 2025

Between:-
Koppadi Krishna, S/o. Srirama Chandra Varma, Hindu, Carpenter, age 40 years, D No Samanthakurru, Allavaram Mandal **...Petitioner**
Vs
Koppadi Veera lakshmi, W/o. Krishna, Hindu, Housewife, age 35 years, D/o. Angani Satyanarayana, N. Kothapalli, Uppalaguptam Mandal. **...Respondent**

The above named petitioner has instituted the above OP No 143 of 2025 seeking divorce By dissolving the marriage dt 24-06-2007 in between the petitioner and respondent by a decree of divorce against the respondent and the above matter stands posted to **11-09-2025 at 10.30 A M** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
(by the orders of the Hon'ble court)
Makireddy Adinarayana Rao
Advocate, Vidyut Nagar
Amalapuram Amalapuram
Dt.11-09-2025 9848059496

ప్రకటన
మహారాజ శ్రీ గౌరవనియులైన జూనియర్ సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) ప్రత్తిపాడు
O.S No242/2023

Between:-
దోనేపూడి గీత ...ప్లైంటిఫ్
మరియు
1.కొలిమి మేరి వీర రాజ్ కుమార్
2.కొలిమి జ్యోతి ...రెస్పాండెంట్స్

ప్లైంటిఫ్ అయిన దోనేపూడి గీత W/o రవి రెస్పాండెంట్స్ అయిన 1.కొలిమి మేరి వీర రాజ్ కుమార్ S/o సత్యనారాయణ 2. కొలిమి జ్యోతి W/o మేరి వీర రాజ్ కుమార్. లింగంపర్తి గ్రామం, ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా. అను వారి పై O.Sనెం. 242/2023 గా గౌరవ నియులైన జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ప్రత్తిపాడు లో ప్రాంసరీ నోటు దావా దాఖలు చేసి ఉన్నారు.పై నెంబర్ కేసు లో కోర్టు వారి నుండి రెస్పాండెంట్స్ కి ఎన్ని సార్లు నోటీసులు, సమన్లు పంపిన తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. రెస్పాండెంట్స్ హాజరు నిమిత్తం గౌరనియ కోర్టు వారు కేసు వాయిదా **18-09-2025**వ తేదీనా వేసి ఉన్నారు. **ది:18-09-2025** వ తేదినా రెస్పాండెంట్స్ స్వయంగా కానీ, ప్లీడరు గారు ద్వారా కానీ **ఉదయం10.30ని॥లకు** కోర్ట్ కి హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకొనవలసిందిగా ఆ విదంగా హాజరు కాకుండా ఆక్షేపణలు తెలియచేయని యెడల రెస్పాండెంట్స్ పరోక్షమున కేసు తీర్మానించబడునని కోర్ట్ వారి ఆర్డర్ పై ఈ ప్రకటన ద్వారా తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఆర్డర్ పై)
N.V.V.S.S.N.L.DEVI
Advocate, Yeleswaram
Cell.9989359545

పత్రికా ప్రకటన
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
O.S.33/2025

Between:-
Korla Subrahmanyam ...**Plaintiff**
And
Korla Durgarao ...**Defendant**
Defendant
KorlaDurgarao, Son of Satyanarayana, Aged 33 years, Hindu, Occ: Pvt Employee, D.No. 1-103/1 , Near M.P.T.C. house road, R/o Arikarevula, Biccavolu Mandal, East Godavari District, Anaparthi PJCJ.

పై నెంబర్ గ్రంథంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావా ను దాఖలు చేయగా సదరు కోర్టు వారు అనేక పర్యయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలాయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు అములు జరుపుటకు **ది.వి. 16-09-2025** తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఏదుట **ది.16-09-2025** తేదిన **ఉదయం10-30ని॥లకు** హాజరు అయ్యు మీ తరుపున అక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరొక్షము ఉత్తర్వులు చేయ్యగలరు.
రామచంద్రాపురం
V.GopalaRao
B.V.V.S.Kameswara Rao
రామచంద్రాపురం Advocates, Ratnampeta
ది.03-09-2005 Ramachandrapuram

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P.No. 16/2025

Between:-
శ్రీ పెనుమత్స గణేష్, తండ్రి సూరిబాబు, డోర్‌నెం.7-119, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరిజిల్లా **...పిటీషనర్**
మరియు
1. శ్రీ చిన్ని సాయి రెడ్డి, తండ్రి రామారెడ్డి, వ్యాపారం, డోర్‌నెం.2-46, మాచవరం, గొల్లలమామిడాడ మండలం, కాకినాడజిల్లా, సెల్.9989798572
2. శ్రీ బావిశెట్టి శివ, తండ్రి సత్యనారాయణ, వ్యాపారం, మెయిన్‌రోడ్, ఐ.పంగిడి, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా, సెల్.9573516680
3. శ్రీ సొలస ఉమా సత్యనారాయణ, తండ్రి విశ్వనాధం, వ్యాపారం, తాళ్ళపూడి, తాళ్ళపూడి మండలం, తూర్పు గోదావరిజిల్లా, సెల్.9000708379
4. యాళ్ల బాబురావు తండ్రి, Not Known, చికెన్ వ్యాపారం, ప్రక్కిలంక, తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరి జిల్లా. సెల్.9440385257
5. శ్రీ బెజ్జంకి ప్రసాదరావు, తండ్రి Not Known, Oppపంచాయితీ ఆఫీసు, తాళ్ళపూడి, తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరిజిల్లా, సెల్.9912426144.
6. శ్రీ నాయుడు పోసిబాబు, తండ్రి Not Known, రైస్ షాప్, మెయిన్‌రోడ్, తాళ్ళపూడి, తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరిజిల్లా, సెల్.9441447723
7. శ్రీ పోలిశెట్టి శ్రీను, తండ్రి Not Known, ఫర్నిచర్‌షాప్, Opp గోపాలస్వామి టెంపుల్, గాంధీబొమ్మసెంటర్, తాళ్ళపూడి, తాళ్ళపూడి మండలం, తూర్పుగోదావరిజిల్లా, సెల్.9440421711
8. The Officeal Reveiver, West Godavari District, District Court Building, Eluru, Eluru District, ...రెస్పాండెంట్స్

పై నెంబరు పిటిషన్‌లో 1 నుండి 7వ రెస్పాండెంట్స్ కు చెల్లించవలసిన బాకీలు నిమిత్తం పిటీషనర్‌ను ఇన్సాల్వెంట్ పర్సన్‌గా డిక్లైర్ చేయమని పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ది.06-10-2025వ తేదిన ఉదయం 10.30ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకోగలరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రకటన వేయడమైనది)
వాయిదా:- 06-10-2025
అత్కూరి సత్యనారాయణ
వాదితరపు అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు,తూ॥గో॥జిల్లా
ది.08-09-2025 సెల్.9849847197

పత్రికా ప్రకటన
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAMACHANDRAPURAM
I.A.No.82/2025 In O.S.33/2025

Between:-
Korla Subrahmanyam ...**Petitioner/Plaintiff**
And
Korla Durgarao ...**Respondent/Defendant**
Respondent/Defendant
Korla Durgarao, Son of Satyanarayana, Aged 33years, Hindgu, Occ.Pvt. Employee, D.No.1-103/1, Near M.P.T.C. house road, R/o. Arikarevula, Biccavolu Mandal, East Godavari District, Anaparthi PJCJ.
పై నెంబర్ గ్రంథంలో పై వాది/పిటీషనురు UNDER ORDER 38 RULE 5 OF CIVIL PROCEDURE CODE
పై నెంబర్ గ్రంథంలో పై వాది/పిటీషనురు పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై పిటీషను ను దాఖలు చేయగా సదరు కోర్టు వారు అనేక పర్యయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలాయాపన చేయుచున్నారు. అందు పై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అములు జరుపుటకు **ది.వి.16-09-2025** తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఏదుట ది.వి **16-09-2025 తేదిన ఉదయం 10-30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున అక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరొక్షము ఉత్తర్యులు చేయ్యగలరు.
V.GopalaRao
B.V.V.S.Kameswara Rao
రామచంద్రాపురం Advocates, Ratnampeta
ది.03-09-2005 Ramachandrapuram

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AMALAPURAM
I.A1024/2022, O.S.36/2018

Between:-
1. Padam Sudarsan S/o. Venkateswara Vara Prasad, Hindu age 32 years, Avocation NIL, D.No.2-100, High School Street, Vegayammapeta, Ramchan drapuram Mandal, E.G.Dt., Ramachandrapuram DMC.
2. Padam Ashok S/o. Venkateswara Vara Prasad, Hindu age 30 years, Avocation NIL, D.No.2-100, High School Street, Vegayammapeta, Ramchandrapuram Mandal, E.G.Dt., Ramachandrapuram DMC **...Petitioners**
And
1. Padam Subbarayudu,
2. Padam Prabhakara Rao S/o. Subbarayudu, Hindu age 63 years, Business, D.No.3-239/1, Ainavilli, Ainavilli Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram DMC
3. Medisetti Chandra Rao (Died)
4. Smt. Nandam Padmavathi W/o. Subramanyam, Hindu age 65 years, House wife, Near Durgamma Temple, Modekurru, Kothapeta Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Kothapeta DMC.
5. Smt. Medisetti Venkata Lakshmi W/o. Chandrarao, Hindu Age 73, House wife, D.No.1-100, Veluvulapalli, Ainavilli Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram DMC.
6. Medisetti Venkateswararao S/o, Chandrarao, Hindu Age 53, Agriculture, D.No.1-100, Veluvulapalli, Ainavilli Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram DMC.
7. Smt. Medida Papayamma W/o. Satyanarayana, Hindu Age 48, House wife, Kondukuru, Ainavilli Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram DMC.
8. Medisetti Sankara Rao S/o, Chandrarao, Hindu Age 45, Agriculture, D.No.1-100, Veluvulapalli, Ainavilli Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Amalapuram DMC.
9. Smt. Yelisetti Kamala Kumari W/o Maheswara Rao, Hindu, Age 43, House wife, Kothapeta, Kothapeta Mandal, Dr.B.R.Ambedkar Konaseema District, Kothapeta DMC **...Respondents**

పై నెంబరు పిటిషనర్లు చనిపోయిన మూడవ రెస్పాండెంట్ మేడిశెట్టి చంద్రరావు గారికి 9వ రెస్పాండెంటును వారసులుగా చేర్పించవమని దాఖలుచేసిన పిటీషన్‌లో 9వ రెస్పాండెంట్‌కు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలు చేయుటకు గాను **ది.19-09-2025**వ తేదీన వాయిదా అయివున్నది. గనుక 9వ రెస్పాండెంట్ వాయిదాకు ఉదయం **గం॥10.30 ని॥లకు** లగాయతు పైకోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల 9వ రెస్పాండెంట్ పరోక్షమున తీర్మానించబడును.
ఆర్.సత్యనారాయణ మూర్తి
అమలాపురం అడ్వకేట్
ది.09-09-2025 ముమ్మిడివరం